తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
30 మార్చి 2024
పేజీలు : 08

## అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో

# సర్కారు భూములు ఆగం



సర్కారు భూమి సర్వే నెం.1000లో ఆక్రమించి నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్

## వందల కోట్ల భూమాఫియా..
## సర్వే నెం. 1000 టార్గెట్..!






అమీన్‌పూర్ ప్రభుత్వ భూమి సర్వే నెం.1000లో అక్రమంగా వేసిన రోడ్డు, ఎంక్రోచ్‌మెంట్

చెరువులో నీళ్లున్నప్పుడు కప్పలన్నీ చుట్టూ వచ్చి చేరతాయి. మనిషి వద్ద సిరిసంపదలున్నప్పుడు మందీమార్బలం పోగుడుతూ వచ్చి చేరిపోతుంటారు. ఇదే తరహాలో భూకబ్జాదారుల వ్యవహారం సాగుతోంది. ప్రభుత్వ భూములు ఖాళీగా కనిపిస్తే చాలు.. లంకెబిందె దొరికినంత సంబరపడిపోతూ దాన్ని వశం చేసుకునేందుకు అవసరమైన జిమ్మిక్కులన్నీ ప్రదర్శిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంటున్న భూబాగోతాలు సర్వత్రా నివ్వెరపరుస్తుండగా.. నలువైపుల నుంచి కమ్ముకొస్తున్న ల్యాండ్ గ్రాబర్స్‌తో సర్కారు భూములన్నీ మాయమైపోతున్నాయి. ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా జిల్లా యంత్రాంగం, స్థానిక రెవెన్యూ పట్టీపట్టనట్టు వ్యవహరించడంతో వందల కోట్ల విలువైన స్థలాలు కనుమరుగుకానున్నాయి. సర్కారు స్థలాలను కాపాడేందుకు ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధా స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అమీన్‌పూర్, మార్చి 29 (జనంసాక్షి)

- నలువైపుల నుంచి గద్దల్లా కమ్ముకొస్తున్న ల్యాండ్ గ్రాబర్స్
- 1016 సర్వే నెంబర్ మాటున మరికొంత స్థలం మాయం
- విచ్చలవిడిగా కమర్షియల్ నిర్మాణాలు, ఇండ్లు, రోడ్లు
- గత కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడీ రిపోర్ట్ ఇచ్చినా బేఖాతర్
- ప్రజావాణికి, తహసీల్దార్‌కు ఫిర్యాదులిచ్చినా అంతా గప్‌చుప్





వార్త మెయిన్ పేజీలో..



2

## టీఆర్ఎస్ ఖాళీ ఖాయం

ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్

# స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం

దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిన శంషాబాద్ ప్రజలు



**శంషాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కేబీఎన్ స్క్రాప్ గోదాంలో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న గ్యాస్ ఏజెన్సీకి మంటలు వ్యాపిస్తున్న తరుణంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అప్రమతమై సిలిండర్లు వేరేచోటికి మార్చడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెండు పైరింజలు, వాటర్ ట్యాంకులు సహాయంతో మంటల్ని అదుపులో తెచ్చారు. శంషాబాద్ టు షాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో జన సందోహంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కేబీఎన్ స్క్రాప్ గోదామును మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి సందర్శించి స్క్రాప్ గోదాము ఇళ్ల మధ్యలో ఉండడంతో స్క్రాప్ గోదాన్ని వేరేచోటకు మార్చాలని గోదాం యజమానులకు తెలియజేశారు.



# భాజాపాతోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి

- **రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి**



**శేరిలింగంపల్లి, మార్చి 29 (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాకారమవుతుందని, ఇందుకోసం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సీటును గెలవడం ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల్సిన అవసరం ఉందని బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డిపిలుపునిచ్చారు. ఈ మేరకు నియోజకవర్గ మసీదు బండలోని పరిధి కొండాపూర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ప్రబారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రవి కుమార్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేందర్ లతో కలిసి అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు సీటు గెలుపే ప్రధాన లక్ష్యంగా పకడ్బందీ ప్రణాళికతో భాజాపత్రినులు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. ఇందులో భాగంగా బూత్ స్థాయి, డివిజన్ స్థాయి, నియోజకవర్గస్థాయి కీలక నాయకులతో కలిపి అసెంబ్లీ నియోజకవర్గ కోర్ కమిటీని ఆవిష్కరించారు. రానున్న వారం రోజుల్లో శేరిలింగంపల్లి పరిధిలోని ఆయా డివిజన్లలో సమావేశాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓవైపు ప్రజలలోకి బలంగా తీసుకెళ్తూనే మరోవైపు బూతు స్థాయిల్లో పార్లమెంట్ ఎన్నికల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వారు ఎత్తి చూపారు. ఇతర పార్టీల నుండి భాజపాలో చేరి నాయకుల పై ప్రత్యేక దృష్టిని సారించాలని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకొని ప్రజలతో మమేకం అవ్వాలని ఈ సందర్భంగా సామ రంగారెడ్డి తదితరులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని భాజపా నేతలు పునరుద్ఘాటించారు. ఇక గత మూడు నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి కబుర్లతో కాలం వెల్లదీస్తుందని, ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో మార్పును కోరుకుంటున్నారని వారన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో గెలిపించాలి : ఈటల



**ఎల్బీనగర్, మార్చ్ 29 (జనం సాక్షి)** : నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించిన ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ సమర్థ పాలనా సుస్థిర ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభివృద్ధి బీజేపీ కే సాధ్యం అన్నారు. మోడీ పాలనా అవినీతి లేని పాలనా అన్నారు. కార్యకర్తలు కష్టించి పని చేసి పార్టీ గెలుపు కోసం పని చేయాలన్నారు. కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ లు మొద్దు లచ్చి రెడ్డి కొప్పుల నర్సింహారెడ్డి పావనకుమార్ రంగనర్సింహాగుప్త ప్రేమిందర్ రెడ్డి జీవన్ రెడ్డి, కొత్త రవీందరుగౌడ్ చింతల్రా సురేందర్ కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి రఘురామనేత మహిళ మోర్చా నాయకురాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**మొయినాబాద్, మార్చి 29 (జనం సాక్షి)**: శుక్రవారం మాజీ సర్పంచ్ మాడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అజిత్ నగర్ గ్రామానికి చెందిన వడ్డ సత్యనారాయణ మరియు మొయినాబాద్ గ్రామానికి చెందిన సలీం మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు.చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పామైన భీమ్ భరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ సర్పంచ్ వీరభద్రస్వామి మరియు తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఆలయ ధర్మకర్త గుర్రం చంద్రశేఖర్ నేత



**ఎల్బీనగర్, మార్చి 29 (జనం సాక్షి)** : కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త గుర్రం చంద్రశేఖర్ నేత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీభవన్ లో గుర్రం చంద్రశేఖర్ నేత కాంగ్రెస్ నాయకులు కోటగిరి శ్రీనివాస్ గౌడ్, చేగోని అశోక్ గౌడ్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ దీప దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుర్రం చంద్రశేఖర్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, గృహ జ్యోతి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్, ఆరోగ్య బీమా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పొడిగింపు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.తాను సొంతగూటికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బారాస పార్టీలో ఉన్న గుర్తింపు లేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయినాటునుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుతాం

- **జవహర్ నగర్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**

**జవహర్ నగర్, మార్చి 29 (జనం సాక్షి)** : పరిశుభ్రమైన పట్టణమే ... ధ్యేయంగా పనిచేస్తున్నామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో శుక్రవారం శానిటీషన్ పనులను కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, ఇంటికి వచ్చే ఆటోరిక్షాలోనే తడి, పొడి చెత్తను వేరుచేసి వేయాలని సూచించారు. చెత్తను సేకరించటంతో పాటు హైపోక్లోరైట్ పిచికారి, ఫాగింగ్ చేస్తున్నామని, పరిశుభ్రమైన నగరంలా జవహర్ నగర్ ను తీర్చిదిద్దుతానని తెలిపారు. పరిశుభ్రత విషయం లో తగ్గేదేలేదని, సిబ్బంది పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చెత్తను సేకరించే పద్ధతులు, సలహాలు సిబ్బంతికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 1.50 లక్షల విరాళం



**తాండూరు మార్చి 29(జనంసాక్షి)** : పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో స్థానిక నాయకులు బాతుల వెంకటయ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉత్సవాలకు హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ నిర్మాణానికి ముందుండి అందరి సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి చేయించిన బాతుల వెంకటయ్యను ఈ సందర్భంగా విట్టల్ నాయక్ అభినందించారు. తన వంతు సహకారంగా శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 1.50 లక్షల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు బాతుల వెంకటయ్య విట్టల్ నాయక్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపికి ఓటు వేసి, మోడీ నాయకత్వాన్ని బలపరుద్దాం

- **రాజేంద్రనగర్ బూత్ అధ్యక్షులు ఇన్చార్జిలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ దిశానిర్దేశం**



**శంషాబాద్, మార్చి 29 (జనంసాక్షి)** : శంషాబాద్ మండల పరిధిలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ అధ్యక్షులు, ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ప్రజలతోపాటు ఇతర ప్రతిపక్ష నాయకులు ఆకర్షతులై బిజెపిలో చేరుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 17 ఎంపీ సీట్లు వై నాట్ 17 అని నినాదాని పోలింగ్ బూత్ అధ్యక్షులకు ఇన్చార్జిలకు తెలియజేశారు. 17 కు 17 ఎంపీ సీట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గెలవాలని ఇన్చార్జిలకు అధ్యక్షులకు సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాషాయపు జెండా రెపరెపలాడాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు కొమురయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, బిజెపి నాయకులు బూత్ లెవల్ అధ్యక్షులు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకుల చిరకాల కోరిక ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వాల్మీకుల కార్పొరేషన్‌ను విధిగా ఏర్పాటు చేయాలి**

**గాంధీభవన్లో తెలంగాణ వాల్మీకి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించిన వైనం**

**వాల్మీకుల సమస్యల సాధనకై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు**

**మక్తల్, మార్చి 29 (జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకుల చిరకాల కోరిక ఎస్టీ జాబితాలో చేర్చాలని, వాల్మీకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అంశాల మీదశుక్రవారం గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి తో తెలంగాణ రాష్ట్ర వాల్మీకి నాయకులు పాల్గొని సీఎం దృష్టి కి తీసుకురావడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకోవడానికి ప్రత్యేకంగా సమయం ఇప్పించిన మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గౌరవ చల్లా వంశీ చందర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. వాల్మీకుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని వారు చెప్పుకొచ్చారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి , మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ , వాల్మీకి రాష్ట్ర కన్వీనర్ వైండింగ్ రాములు , ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ఏ .రవికుమార్, హనుమంతు, నారాయణ రెడ్డి , రేపల్లె కృష్ణ, బాల మణెమ్మ, వరంగల్ కృష్ణమూర్తి ,అడ్వకేట్ కురుమన్న, నీరజ్, లొట్టి శీను, నాగ శంకర్, భీమన్న నాయుడు, ఎర్ర నరసింహ, రాచాల శ్రీనివాసులు, సత్యనారాయణ, వెంకటేష్, సురేష్, ఆంజనేయులు ,సురేష్, సూర్య టైలర్ ఆంజనేయులు, భారత్ గ్యాస్ వెంకటేష్, బోయ వెంకటేష్ ,బోయ నరసింహ, శరణప్ప ,గోపాల్, రాజ్ కుమార్, రుమాండ్ల రాములు, శరణన్న, వెంకట్ రాములు, రమేష్, రమేష్ నాయుడు, ఆంజనేయులు ,గడ్డం రమేష్, లక్ష్మన్న, రవి, కొండన్న ,దేవేంద్రప్ప, శివశంకర్, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ ఖాళీ ఖాయం

**ఎన్నికల ప్రచారంలో. ఈటల రాజేందర్**

**కుత్బుల్లాపూర్ మార్చి 29 (జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని బాచుపల్లి కౌసల్య కాలనీ, శ్రీనివాస్ నగర్, నిజాంపేట్, శ్రీరామ గుట్ట, దుండిగల్, గాగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాను నాలుగు సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. పార్లమెంటు స్థానాలలో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారన్నారు. వంద రోజులలో హామీలను నెరవేరుస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి స్థానం నుండి పోటీ చేస్తున్న తనను భార్యతో గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా నినాదంతో విదేశీ వస్తువుల ఉపయోగాలను తగ్గించడంలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది అన్నారు. గత పది సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపీ డాక్టర్ అంజు అరెస్టు

**సర్టిఫికెట్ లేని నకిలీ వైద్యుడుగా గుర్తింపు**

**డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**



**తాండూరు మార్చి 29(జనంసాక్షి)** అశ్లీల వీడియోలను వాట్సాప్ ఫార్వర్డ్ చేసిన ఆర్ఎంపీ డాక్టర్ భాగోతం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనలో ని ఆర్ఎంపీ డాక్టర్ అహమద్ అలీయాస్ అంజు(46)ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ఆర్ఎంపీ వైద్యుడుగా చెలామణి అవుతున్న అహమద్ ఓ మహిళతో ఉన్న అశ్లీల దృశ్యాలను వాట్సాప్ గ్రూపులలో ఫార్వడ్ చేశారు. బాధిత మహిళ ఈనెల 11న తాండూరు పట్టణ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు ఆర్ఎంపీ వైద్యుడు కోసం గాలింపు చేపట్టారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న అహమద్ ను శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా ఉద్దండాపూర్ లో అరెస్టు చేయడంతో పాటు రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా అహమద్ ఎలాంటి ఆర్ఎంపీ, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ లేకుండా వైద్యం చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అతనిపై రేప్ కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ప్రివెంటివ్ యాక్ట్, చీటింగ్ అభియోగాలతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# మైనర్ బాలికను బండరాయితో మోది హత్య



**రాజేంద్రనగర్, మార్చి 29(జనం సాక్షి) :** మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక దారుణ హత్య జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున మైలార్దేవ్పల్లి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జల్పల్లి కి చెందిన మైనర్ బాలికగా గుర్తించారు. అత్తాపూర్ కు చెందిన మోయిన్(31) అనే వ్యక్తి కి , మైనర్ బాలికతో సన్నిహిత సంబంధం ఉంది.శుక్రవారం వీరిద్దరి మధ్య ఏదో విషయంపై వాగ్వాదం జరిగిందని దీంతో మోహిని అనే వ్యక్తి బండరాయితో మోది హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మైనర్ బాలికను ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

# సూపర్ వైజర్ అదృశ్యం



**జవహర్ నగర్, మార్చి 29 (జనంసాక్షి) :** పనికి వెలుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్ళిన సూపర్ వైజర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ నాగరాజు కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ కేపీఎక్కాలనీలో పల్లెబోయిన శివప్రసాద్, భార్య పుష్పతో కలిసి నివాసముంటున్నాడు. శివప్రసాద్ (35) పంజాగుట్టలోని ఓ కాలనీలో సూపర్వైజర్ పనిచేస్తు జీవనం సాగించేవాడు. ఈ నెల 27న రోజువారి పనుల కోసం కాలినడకన బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యంత వైభవంగా 'రామాయణ కల్పవృక్షం' ప్రారంభం



**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** సంగీత, నృత్య మహోత్సవం అయిన 'రామాయణ కల్పవృక్షం'ను హైదరాబాద్‌లోని సీసీఆర్టీ క్యాంపస్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ శుక్రవారం ప్రారంభించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులు పాటు అనగా 29, 30, 31వ తేదీలలో జరగనున్నాయి. ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి, పండితురాలు, వక్త, రచయిత, పద్మశ్రీ, ఎస్ఎన్ఏ అవార్డు గ్రహీత ఆనంద శంకర్ జయంత్ (ఐఆర్టీఎస్, రిటైర్డ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర నాట్యారంభ, బృత్ సహకారంతో ఏర్పాటు చేశారు.

# తోటి మిత్రుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**తాండూరు మార్చి 29 (జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా యాలాల మండలం దేవనూరు గ్రామానికి చెందిన చిట్లపల్లి భీమయ్య కుమారుడు చిట్లపల్లి వెంకటయ్య అనారోగ్యంతో శుక్రవారం తుది శ్వాస వదిలారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం క్షమించడంతో శుక్రవారం స్వర్గస్తులయ్యారు.అయితే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆర్థిక స్తోమత లేని మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు 10వ తరగతి చదువుకున్న 94 బ్యాచ్ సభ్యులు మానవత దృక్పథంతో ముందుకు వచ్చి సుమారు రూ.10వేల వరకు కుటుంబ సభ్యులకు అందజేసేందుకు ముందుకు వచ్చారు. శనివారం స్వగ్రామమైన దేవనూరులో అంత్యక్రియలు నిర్వహిస్తారు. మృతుని కుటుంబాల సభ్యులకు ఎలాగైనా ఆదుకోవాలని తోటి మిత్రులు ఏకతాటిపై వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు అయితే శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేస్తామని మిత్రులు తెలిపారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు పదవ తరగతి చదువుకున్న 94 బ్యాచ్ సభ్యులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కాప్రా, మార్చి 29 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజక వర్గం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ చౌరస్త లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బి జే అర్ కాలనీలో ఉన్న జండా దిమ్మె వద్ద తెలుగు దేశం పార్టీ జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు టీ జి కె మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు లు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసమే పుట్టిన తెలుగు దేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 పురుడు పోసుకుని.. నాటి నుండి నేటి వరకు నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ త్నెగుదేశం అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ శ్రీరాములు, తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజ్ గిరీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి రాంచందర్ గౌడ్, సీనియర్ నాయకులు బిక్షపతి, ఉపేందర్, వరదరాజు, నాగేశ్వరావు, వెంకటేష్, రమేష్, హరి, శ్రీనివాస్, నందం గౌడ్, కృష్ణ, సత్యం, నవీన్, కృష్ణారావు, తిరుపతి రావు, రాజు, వెంకటేశ్వరరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చీదు హన్మంత్ రెడ్డి



**మేడ్చల్, మార్చి 29, (జనం సాక్షి) :** మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన చీదు హన్మంత్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం మేడ్చల్ కోర్టు వద్ద జరిగిన బార్ అసోషియేషన్ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు చీదు హన్మంత్ రెడ్డి, అనిల్ కుమార్, ప్రభాకర్ రెడ్డిలు అధ్యక్షుడి పదవి కోసం పోటీ పడగా చీదు హన్మంత్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి అనిల్ కుమార్ పై 8 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. మొత్తం 210 ఓట్లలలో హన్మంత్ రెడ్డికి 99 ఓట్లు, అనిల్ కుమార్ కు 91 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా ప్రధానకార్యదర్శిగా ఎస్. లింగారెడ్డి తన సమీప ప్రత్యర్థి పవన్ కుమార్ పై 38 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మిగతా పోస్టను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఓటు వేసిన న్యాయవాదులకు, తన విజయానికి విశేషంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆదిబట్ల పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేసే నిందితుల అరెస్ట్

**ఇబ్రహీంపట్నం ,మార్చ్ 29(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేసే నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చెడు వ్యసనాలకు అలవాటు పడిన కాలేజ్ యువతే లక్ష్యంగా చేసుకొని గంజాయి సరఫరా చేసే నింధితులను పక్క సమాచారంతో రాజాసింగ్,లోకేశ్వర్, అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు,రాజాసింగ్ అనే వ్యక్తి మంగల్ హాట్ ప్రాంతని కేంద్రంగా చేసుకొని బొంగ్లూర్,కొంగరా కాలన్,ఇంజాపూర్ వంటి ప్రాంతాల్లో గంజాయి సరఫరా చేసే నిందితులను అరెస్ట్ చేశామన్నారు,ఆదిబాట్ల గ్రామంలోని బీర్పప్ప దేవాలయం ప్రాంతంలో గంజాయి సరఫరా చేస్తుండగా చాకచక్యంగా నింధితులను పోలీసులు పట్టుకున్నామన్నారు,వారి వద్ద నుండి 3.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు,రాజాసింగ్ పై గతంలోనే పలు పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి కేసులు ఉన్నాయని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు కృష్ణ, వెంకటేష్, సిబ్బందిని సిఐ అభినందించారు



# వాహనాల తనిఖీలో పట్టుబడ లక్ష 44, వేల రూపాయలు



**దౌల్తాబాద్ మర్చి,29(జనం సాక్షి):** దౌల్తాబాద్ మండలం లోని చంద్రకల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు నిర్వహించగా కర్ణాటక రాష్ట్రంలోని గుర్మిటికల్ నుండి కొడంగల్ కు %ఖూ 04వీవీ%0684 నెంబర్ గల కారు ను తనిఖీలు చేయగా ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్ష,44 వేల రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపిన ఎస్సై శ్రీశైలం యాదవ్ , ఏ ఎస్ఐ ముతరాజు సిబ్బంది.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఎంపీపీ రవికాంత్‌కు ఆహ్వానం

**కొడంగల్ మార్చి29(జనం సాక్షి) :** కొడంగల్ నియోజకవర్గం, దౌల్తాబాద్ మండల, చల్లాపూర్ గ్రామంలో ఏప్రిల్ 10న ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి చల్లాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదన్న కుమారుడు నవపేట్ ఎంపీపీ రవికాంత్ గారిని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పోలేపల్లి గ్రామములో ఎల్లమ్మ దేవాలయం దగ్గర మర్యాదగాపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగిందనీ చల్లాపురం అంబేద్కర్ సంఘాల వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యు. రమేష్ బాబు,అంబేద్కర్ సంఘం సలహాదారుడు గట్టుపల్లి నర్సింలు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బడేపల్లి భాస్కర్, చల్లాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు శ్యాంసుందర్,గుమి రాములు కోస్గి దస్తప్ప, కిందికేరి వెంకట్, వెన్నచెడ్ వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం

**మొయినాబాద్ (జనంసాక్షి) :** ఎలక్ట్రో బాండ్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక దోపిడికి పాల్చడుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీ జనతాపార్టీ కులం, మతం పేరుతో ప్రాంతాలను విడగొట్టి నీచ రాజకీయాలు చేసి లబ్ధిపా మత్రలు చేస్తుందని మండిపడ్డారు. సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండ డిజిల్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్న జారతీయ జనతాపార్టీకి దేశ ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తమ్మల మానెయ్య, ఎంపీటీసీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్లు పురాణం వీరభద్రస్వామి, మాడి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు కేబుల్ రాజు, మర్రి రవీందర్రెడ్డి, రాజుగౌడ్, ఎన్ మహేందర్రెడ్డి, కుమార్యాదవ్, జైపాల్రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రెటరీ ఎండి షరీఫ్



**ఎల్బీనగర్, మార్చి 29 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రెటరీ ఎండి షరీఫ్ అన్నారు. శు క్రవారం నాడు. సీఎం క్యాంప్ ఆఫీస్ లో ఎండి షరీఫ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బో కే అందజేసి శాలువా కప్పి సన్మానించారు.. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**మల్కాజిగిరి,మార్చి29 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్స్ ఒగ్గు చంద్రశేఖర రావు, కరణం గోపి,పిట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సఫిల్ గూడా చౌరస్తా, మౌలాలి గాంధీ నగర్ లోని ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొద్ది రోజులలో పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావు కు దక్కుతుందని,రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడ శ్రీనివాస్,గుంటి భీమ్రాజ్,లలితా చౌదరి, రమేష్,కటికల నరేష్,సుమన్ బాబు, సుధాకర్,శివ నరేష్,సుందర్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**మల్కాజిగిరి,మార్చి29(జనంసాక్షి) :** ఆనంద్ బాగ్ సబ్ స్టేషన్ పరిధిలోనీ శివపురి 11 కె.వి ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7:30 నుండి 8 గంటల వరకు '30 నిమిషాలు'శివపురి కాలనీ,అష్టభుజ టెంపుల్,బ్రమరాంబికా కాలనీ,విష్ణుపురి కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.